




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం। 15 జూలై 2025

పేజీలు 8


# మొక్కజొన్న పంట దున్నివేత

- వర్షాలు లేక ఎండిపోతున్న పంటలు
- 7 ఎకరాల్లో మొక్కజొన్న పంటను దున్నేసిన రైతు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వినతి



ట్రాక్టర్‌తో మొక్కజొన్నను దున్నుతున్న రైతు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ఈ సారి ఖరీఫ్ రైతులకు కన్నీరే మిగుల్చుతుంది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి వర్షం అంతం మాత్రమే కురుస్తుంది. అడప, దడప కురిసిన వర్షాలకు రైతులు మొక్కజొన్న, కంది, ఇతర పంటలను సాగు చేశారు. గత కొన్ని రోజుల నుంచి వర్షం కురియకపోవడంతో 20రోజుల క్రితంవేసి మొక్కజొన్నపంటలు ఎండిపోతున్నాయి. దీంతో దిక్కుతోచని రైతులు ఎండిపోతున్న పంటలను చూడలేక ట్రాక్టర్ సహాయంతో దున్నుతున్నారు.

మిగతా 2లో

### శానిటేషన్ కార్యక్రమాలు
# ముమ్మరంగా చేపట్టాలి



కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా (ఫైల్‌ఫోటో)

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరిగేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. సోమవారం శానిటేషన్,

మిగతా 2లో

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ఏడాది అయినా అమలు చేయకుండ పూర్తిగా విఫలం చెందారని ఏఐవైఎఫ్ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఏఐవైఎఫ్ ఆద్వర్యలలో 20లక్షల ఉద్యోగాల కల్పన ఎక్కడా అంటూ కర్నూలు కలెక్టరేట్ వద్ద అర్ధనగ్న ప్రదర్శనలు చేస్తూ ఖాళీ ప్లేట్లతో బిక్షమెత్తుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 20లక్షల ఉద్యోగాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మరో హామీ అయిన నిరుద్యోగ బృతి ఎప్పుడు అమలు చేస్తారని నిరుద్యోగులు ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో వెనుకంజలో ఉందని విమర్శించారు. అధికారం చేపట్టి సంవత్సర కాలం అవుతున్నా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ కాలయాపన

మిగతా 2లో

### మాకు ఉద్యోగాలు

- నిరుద్యోగాభృతి ఇవ్వాలని అర్ధనగ్న ప్రదర్శన చేసిన ఏఐవైఎఫ్ నాయకులు
- కర్నూలు కలెక్టరేట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

# ఎప్పుడిస్తారు..?




నిరసన తెలుపుతున్న నిరుద్యోగులను అడ్డుకుంటున్న పోలీసులు

### నంద్యాల రహదారి పై పొగాకు రైతుల
# రాస్తారోకో ,నిరసన

- రెండు గంటలపాటు రోడ్డు పై రైతుల బైఠాయింపు
- పోలీసుల జోక్యంతో కంపెనీ మేనేజర్ రైతు సంఘాల నాయకులు, రైతులతో చర్చలు..

**గడివేముల,మేజర్‌న్యూస్ :** జిపిఐ పొగాకు కంపెనీవారు పొగాకు కొనుగోలు చేసే విషయంలో ముందస్తుగా రూ.18వేలకు ఒప్పందం చేసుకొని,రైతులు పొగాకు బెడలను తీసుకొని వచ్చిన అనంతరం తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని, పొగాకు బేళ్ళు నాణ్యతగా లేవని రైతులను మోసం చేయడంతోనంద్యాలజిల్లా,కడప జిల్లాకు చెందిన రైతులు,రైతు సంఘాల నాయకులు నంద్యాల రహదారి పై సోమవారం రాస్తారోకో నిర్వహించి,రోడ్డు పై బైఠాయించినిరసన నిర్వహించారు. రైతులు,రైతు సంఘాల నాయకులు

మిగతా 2లో



రైతులు,రైతు సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

# రెవెన్యూ వర్సెస్ పోలీసు..!

- నంద్యాల రైతునగరం స్మశానవాటిక కొలతలకు బ్రేక్
- తమకు చెప్పి నిబంధనల మేరకు కొలతలు వేయాలని స్పష్టం చేస్తున్న పోలీసులు
- ప్రాథమిక సమాచారం సేకరించి వెనుదిరిగిన రెవెన్యూ శాఖ
- స్మశాన వాటిక చుట్టూ యజమానులకు నోటీసులు జారీ చేయనున్న రెవెన్యూ శాఖ
- మరీ..నోటీసులు డా.మధుసూధన్‌రావుకా..! శ్రావణిరెడ్డికా..!
- శ్రావణిరెడ్డి పై రైతునగరం గ్రామస్తుల కబ్జా ఆరోపణలు

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల రైతునగరం స్మశాన వాటిక స్థలంపై రెండు ప్రభుత్వ శాఖల మధ్య వార్‌కి తెర లేచింది. ప్రభుత్వ శాఖల్లో కీలకమైన పోలీసు, రెవెన్యూ యంత్రాంగాల మధ్య స్మశాన వాటిక స్థలం చిచ్చును రాజేసింది. రెవెన్యూ శాఖ పరిపాలనలో భాగమైన కొలతల అంశం రెండు శాఖల మధ్య అగ్గిని రాజేశాయి. తమకు చెప్పకుండా కొలతలు వేయవద్దని పోలీసుశాఖ రెవెన్యూ

మిగతా 6లో



స్మశాన వాటికను రెవెన్యూ బృందం పరిశీలిస్తున్న దృశ్యం

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్



వివరాలు వెల్లడిస్తూ మాట్లాడుతున్న డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు చెందిన షేక్ బాబు ఫకృద్దీన్, షేక్ దాదా పీరా, కడప జిల్లాకు చెందిన చౌడ గండ్ల, నంద్యాల జిల్లాకు చెందిన సుభాన్, షాపీర అనే ఐదు మంది ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్నట్లు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి నంద్యాల చెక్‌పోస్టు దగ్గర అరుంధతి నగర్‌లోని ఖాళీ ప్రదేశంలో పట్టుకున్నామని తెలిపారు. వీరు కర్నూలు,అనంతపురం, గుంతకల్లు, అన్నమయ్య, హైదరాబాద్‌లలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. వీరి నుండి 24 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఐదు మంది ముఠా సభ్యుల్లో ముగ్గురిని అరెస్టు చేశామని పరారీలో ఉన్న ఇద్దరిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. దొంగలించిన వాహనాలకు నకిలీ

మిగతా 2లో

# శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

సీజనల్ వ్యాధులు, టేక్ హోం రేషన్ అంశాలపై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, ఈఓఆర్డీలు, సిడిపిఓలు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున శానిటేషన్ నిర్వహణ చేపట్టాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండ గ్రామాలు, పట్టణాల్లో క్రమం తప్పకుండ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి పైప్‌లైన్లు లీకేజీలు లేకుండా చేయాలని, తాగునీటి ట్యాంకులను శుభ్ర పరచడం కచ్చితంగా చేయాలన్నారు. ఈ అంశాలపై రోజు వారి పర్యవేక్షణ చేయాలన్నారు. చిప్పగిరిలో ఏరూరు, కోడుమూరు మండలంలో 3, హొళగుందలో హెబ్బటం, కోసిగిలో చిర్తనకల్, ఓర్వకల్‌లో లొద్దిపల్లె, పెద్దకడుబూరులో నౌలకల్ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని, ఎందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని ఎంపిడిఓ, ఈఓఆర్డీలను ప్రశ్నించారు. ఈ గ్రామాల్లో ప్రత్యేకంగా తనిఖీలు చేసి నివేదిక సమర్పించాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, ఐసిడిఎస్ పిడి నిర్మల, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, అదనపు డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఉద్యోగాలు ఎప్పుడిస్తారు..?

(మొదటి పేజీ తరువాయి)




ఖాళీ ప్లేట్లతో నిరసన తెలుపుతున్న నిరుద్యోగులు

చేయడం సిగ్గు చేటన్నారు. 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మీనావేషాలు లెక్కవేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ భృతి, ఉద్యోగాలను ప్రకటించకపోతే రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు. అంతకుముందు కలెక్టరేట్ వద్దనున్న గాంధీ విగ్రహం నుండి ఏఐవైఎఫ్ నాయకులు పెద్దసంఖ్యలో కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకునేందుకు పోలీసులు కంచె వేశారు. ఈ నేపథ్యంలో కంచె దాటి ప్రయత్నం విద్యార్థులు చేయగా పోలీసులు వారిని అడ్డుకోగా ఇరువురి మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న తదితరులు పాల్గొన్నారు.

**CHANG OF NAME**

I MIDDE MALLIKA W/O ARMY NO : 15256335A L/NK MIDDE SUDHAKAR R/O NANDAVARAM, BANAGANAPALLI, NANDYALA, ANDHRA PRADESH. PIN : 518124 DECLARED THAT MY NAME IS ABBALA MALLIKA WRONGLY MENTIONED IN MY HUSBAND ARMY RECORDS BUT MY CORRECT NAME - MIDDE MALLIKA ALL CONCERNED NOTE THIS

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌ః** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందవరం నందు అనంతపురం వాస్తవ్యులు గండికోట శివ వారి ధర్మపత్ని శైలజ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 25116 విరాళాన్ని ఆలయ కమిటీ ఛైర్మెన్ పి.వి కుమా ర్ రెడ్డి సమక్షంలో ఆలయ వేద పండితులకు అంద జేశారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# నంద్యాల రహదారి పై పొగాకు రైతుల రాస్తారోకో,నిరసన

(మొదటి పేజీ తరువాయి)

తెలిపిన వివరాల మేరకు.. గడివేముల మండలం చిందుకూరు గ్రామం వద్ద గల జిపిఐ పొగాకు కంపెనీ వారు పొగాకు కొనుగోలు చేసే విషయంలో ముందస్తుగా రూ.18వేలకు ఒప్పందం చేసుకొని, నంద్యాల జిల్లా సంజామల, అవుకు, ఆళ్లగడ్డ, రుద్రవరం, మండలాలు మరియు కడప జిల్లా పెద్దముడియం మండలం, జమ్మలమడుగు మండలం గ్రామాల నుండి సుమారు 150మంది మంది రైతులు పొగాకు బేళ్లను ఎత్తుకొచ్చిన అనంతరం కంపెనీ వారు రూ.3వేలనుంచి రూ.4వేలకు కొనుగోలు చేస్తామని, కొన్ని వేళ్లనునాణ్యత పేరుతో తిరస్కరించడం వల్ల ఆగ్రహించిన రైతాంగం కంపెనీ వాళ్ళ మోసానికి వ్యతిరేకంగా గడివేముల నుండి నంద్యాలకు వెళ్ళు రోడ్డుపైన రాస్తారోకో నిర్వహించి రోడ్డు పై బైఠాయించి నిరసన నిర్వహించినట్లు రెండు నంద్యాల,కడప జిల్లాల రైతులు, రైతు సంఘాల నాయకులు తెలిపారు. విషయం తెలుసుకున్న గడివేముల పోలీసులు, మరియు పాణ్యం సిఐ కిరణ్ కుమార్ రెడ్డి ఫోన్లో మాట్లాడడం, గడివేముల తహశీల్దార్ వెంకటరమణ ఫోన్లో రైతు సంఘాల నాయకులతో మాట్లాడి జిపి కంపెనీకి సంబంధించిన మేనేజర్‌ని పిలిపించి రేట్ల విషయం కొనుగోలు విషయం చర్చించడంతో రైతులు,రైతు సంఘాల నాయకులు ఆందోళన విరమించి వారు తీసుకొని వచ్చిన పొగాకును గౌడౌన్ వద్ద తీసుకెళ్ళారు. అనంతరం కొనుగోలు ప్రారంభం అయ్యాయి. ఈ కొనుగోళ్లలో కూడా ముందస్తుగా చెప్పిన రూ.18 వేలు కాకుండా రూ.4 వేల నుండి రూ.8 వేల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భం గా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, మరియు కడప జిల్లా పెద్దమడియన్ గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి, సంజామల మండలం నొస్సం గ్రామానికి చెందిన సంజీవరాయుడు, మరియు రుద్రవరం మండలానికి చెందిన గంగయ్య, నరేంద్ర కుమార్ తదితరులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల్లోని పొగాకు రైతులందరిని ప్రైవేటు కంపెనీలు విచ్చలవిడిగా కొనుగోలు మరియు రేట్ల విషయంలో దోపిడీ చేస్తున్నరాష్ట్ర ప్రభుత్వంఏమాత్రం చలించడం లేదని, ఇతర జిల్లాల్లో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు పెట్టి మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తున్న రాయలసీమ రైతాంగానికి కొనుగోలు కేంద్రాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధం కావడం లేదు. రాయలసీమ ప్రజా ప్రతినిధులు కనీసం నోరు తెరిచి మాట్లాడకపోవడం రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతున్నది. దీన్నిబట్టి చూస్తుంటే కంపెనీలు, ప్రభుత్వం కుమ్మక్కై రాయలసీమ పొగాకు రైతులను దివాలా తీస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నంద్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మార్కెడ్ ద్వారా రైతుల వద్ద ఉన్న మొత్తం పొగాకునుకొనుగోలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప నంద్యాల జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల రైతులు జి. చంద్రశేఖర్ యాదవ్, గురెడ్డి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ స్థంభించిపోయిన దృశ్యం

# మొక్కజొన్న పంట దున్నివేత

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని సింగరాజుపల్లె గ్రామానికి చెందిన స్వామి రెడ్డి అనే రైతు 7 ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేశాడు. వర్షం కురియకపోవడంతో మొలిచిన మొక్కజొన్న పంట ఎండిపోతుంది. దీంతో పంట పండదని భావించి ట్రాక్టర్ సహాయంతో మొక్కజొన్న పంటను దున్ని వేశాడు. దాదాపు రూ. 1.40 లక్షల నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నందికుంట, గుమ్మడాపురం, కొత్తపల్లి, లింగాపురం గ్రామాలలోనూ పలువురు రైతులు వేసిన మొక్కజొన్న పంటలను దుక్కి దున్ని వేస్తున్నారు. సంగమేశ్వరం ఎత్తిపోతల పథకానికి నీరు చేరినప్పటికీ నీరు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని కోరారు.

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)



స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

ఆర్‌సిలు తయారు చేసి విక్రయించే వారని తెలిసిందని ఈ విషయంపై దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో విధులు నిర్వహించిన పోలీసులను డిఎస్పీ అభినందించి వారికి నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ శేషయ్య, ఎస్ఐలు మల్లికార్జున, చంద్ర, హెడ్ కానిస్టేబుళ్లు చెంచన్న, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు శేఖర్, చంద్రబాబునాయుడు, నాగేశ్వరరావు, పాండు నాయక్, ముజఫర్ రహిమాన్, పరమేశ్వరుడు పాల్గొన్నారు.

## డోన్ మండల సొసైటీ చైర్మన్‌గా యల్లగౌడ్

**డోన్, మేజర్‌న్యూస్‌ః** డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సహాయ సహకారంతో సోమవారం డోన్ మండల సొసైటీ చైర్మన్‌గా యల్లగౌడ్ ప్రమాణస్వీకారం చేశారు. టిడిపి రాష్ట కార్యదర్శి కోట్రికె వెంకట ఫణిరాజ్, ఆర్ఈ. నాగరా జు, కొత్తకోట శ్రీనివాసులు, కొత్తపల్లి రంజిత్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బెల్టుషాపులు పై స్పందించని ఎక్సైజ్ శాఖాధికారులు

- పల్లెల్లో బెల్టుషాపుల వద్దనే మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులు
- పట్టించుకోని ఎక్సైజ్.. సివిల్ పోలీసులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో అనేక పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు నడుపుతున్న వ్యక్తుల పై ఎక్సైజ్ శాఖాధికారులు గాని ఇటు సివిల్ పోలీసులు గాని ఏమాత్రం స్పందించడంలేదనిఅయాగ్రామాలప్రజలు,మహిళలుతీవ్రంగా విమర్శిస్తున్నారు. ముఖ్యంగా మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో రెండు మద్యం షాపులు ఉన్నాయి. అయితే రెండు మద్యం షాపు యజమానులు ఇటీవల గ్రామాలలో మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నా వ్యక్తులను చేరదీసి ఆ ఒకొక్క వ్యక్తి వద్ద నుంచి రూ.30వేల నుంచి రూ 50వేల వరకు వారితో డిపాజిట్లు చెయుంచుకొని డిపాజిట్‌కి సరిపోయే మద్యం షాపుల నుండి మద్యం సరఫరా చేస్తున్నారని తెలిపారు. దీని వలన గ్రామాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నాయని తెలిపారు.పెద్దకడుబూరు మండలంలోని కంభళదిన్నే.జాలవాడీకంభళదహాల్‌ముచ్చిగేరి. హనుమాపురం గవిగట్టు. చిన్నతుంబళం నాగలాపురం. బాపులదొడ్డి. హులికన్వి. బసలదొడ్డి. తారాపురం. చిన్నకడుబూరు. మేకడోనా. కల్లుకుంట రంగాపురం నౌలెకల్ దొడ్డిమేకల. హెచ్ మురువణీ వంటి అనేక గ్రామాల్లో కర్నాటక మద్యం (టెట్రాప్యాకెట్లును)తోపాటు నాటుసారా. మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే ఎక్సైజ్. సివిల్ పోలీసులు ప్రతి బెల్టుషాపులు నుండి నెలనెల మామూళ్లు తీసుకుంటుండటం వలన బెల్టుషాపులు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒకొక్క గ్రామంలో ఐదారు మంది వ్యక్తులు మద్యం బెల్టుషాపులు నడుపుతున్న వారి పైన ఎలాంటి చర్యలు లేక పోలేదని ప్రజలు అంటున్నారు. అలాగే గ్రామాలలో కొంతమంది బహిరంగ ప్రదేశాల్లో ను బీడీ బంకుల్లో కూల్ డ్రింక్ షాపులు. హోటళ్లు. మరికొంత మంది తమ ఇంటి వద్దనే మహిళలు లేదా తమ పిల్లలతో మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నాట్లు విశ్వసనీయ సమాచారం.అలాగే బెల్టుషాపులు వద్దనే మద్యం ప్రియులు మద్యం సేవించి అక్కడే ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు. అదే విధంగా మద్యం మత్తులో మహిళల పై దాడులకు దిగుతున్నారు.ఇంత జరుగుతున్న ఎక్సైజ్ మరియు సివిల్ పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారే తప్పా.. బెల్టుషాపుల పై ఎలాంటి దాడులు చేయడం లేదని అయా గ్రామాల ప్రజలు. మహిళలు. తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన జిల్లా ఎక్సైజ్ శాఖాధికారులు స్పందించి పల్లెల్లో పుట్టుగొడుగుల్లా పుట్టుకొస్తున్నా బెల్టుషాపుల పై బెల్టు తీయాలని పలువురు కోరుతున్నారు.

## కానిస్టేబుల్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్న పోలీసులు

- త్వరలో బిసి కమీషన్, హ్యూమన్ రైట్స్ కమీషన్‌ను ఆశ్రయిస్తాం
- బీజేపీ రాష్ట్ర నాయకులు పోలంకి రామస్వామి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** బిజెపి కార్యకర్త మధుగౌడ్‌పై దాడి చేసిన కానిస్టేబుల్ రఫి, అతని తమ్ముడుపై తాలుక సిఐ, ఎస్ఐలు ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు పోలంకి రామస్వామి అన్నారు. కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మధుగౌడ్‌ను సోమవారం పోలంకి రామస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుగౌడ్ బిజెపి కార్యకర్త అన్న కోపంతోనే కానిస్టేబుల్ రఫి, అతని తమ్ముడు వారి మిత్రులు కలిసి కట్టెలు,



మధుగౌడ్‌ను పరామర్శిస్తున్న పోలంకి రామస్వామి, నాయకులు

రాడ్లతో దాడి చేశారన్నారు. ఒక మనిషిని చంపేందుకు కుట్ర పన్నిన కానిస్టేబుల్, అతని తమ్ముడిపై పోలీసులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే మధుగౌడ్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని రిమాండ్‌కు పంపాలన్నారు. లేనిపక్షంలో త్వరలోనే జాతీయ బిసి కమీషన్, రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. గతంలో 1టౌన్ సిఐ స్థానిక ఎన్నికల నేపథ్యలలో 2వ వార్డు బిజెపి అభ్యర్థి గణేష్‌పై దురుసు ప్రవర్తన చేసి కటకటాల పాలైనట్లు గుర్తు చేశారు. ఈ విషయం పోలీస్ ఉన్నతాధికారులు దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజీ జగదీష్, విక్కీ వెంకటేశ్వర్లు, డా.జి నాగేంద్ర, శ్రీనివాస్ ఆచార, గణేష్, కటిక ప్రసాద్, నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపిపి



జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ప్యాపిలి మండల అభివృద్ధి కొరకు అటు అధికారులు ఇటు ప్రజాప్రతి నిధులు సహకరించాలని ఎంపిపి గోకుల్‌లక్ష్మి అన్నారు. సోమ వారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎంపిపి గోకుల్‌లక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాసరావులతోపాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు దివంగత జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిపి గోకుల్‌లక్ష్మి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను, ప్రజలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎంపిటిసిలు, సర్పంచ్‌ల వేతనాలను, అదేవిధంగా గత ప్రభుత్వంలో పనిచేసిన పనులకు సంబందించిన బిల్లులు మంజూరయ్యేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఏపిఓ శ్రీవిద్య మండల సర్వసభ్య సమావేశంలో ఉపాధి హామి పథకంకు సంబందించి నివేదికలను వినిపించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి దిలీప్‌చక్రవర్తి, ఏపిఓ శ్రీవిద్య, ఎంఈఓ వెంకటేశ్వరనాయక్, ఉద్యానవన అధికారిణీ కళ్యాణి, ఇంచార్జ్ ఈఓఆర్‌డి శికుమార్‌గౌడ్, వైద్యాధికారి రాహుల్, వ్యవసాయ అధికారి రాజేష్, మండల కోఆప్షన్ మెంబర్ రసూల్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముళ్ళకంప తొలగింపు



ముళ్ళచెట్లను తొలగిస్తున్న వైకాపా నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాతనూరు గ్రామంలో యస్‌సి కాలనీలో ఉన్న ముళ్ళ చెట్లను తొలగించడమ జరిగింది. యస్‌సి కాలనీలో నివాసమున్న కాలనీవాసులకు రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నట్లు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో ఆయన స్పందించి దారికి ఇరువైపుల ఉన్న ముళ్ళచెట్లను జెసిబితో తొలగించడం జరిగింది. ముళ్ళచెట్లను తొలగించడంతో కాలనీకి రాకపోకలతో సులభతరమైందని కాలనీవాసులు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాతనూరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రక్షణ గోడ ఏర్పాటు చేయండి




**సంజామలమేజర్,న్యూస్ :** సంజామల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రక్షణ గోడ ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు. రక్షణ గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో 10 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు ప్రహారీగోడ నిర్మించలేదన్నారు. పాఠశాలలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు దాదాపు 80మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో విద్యార్థినీలకు అన్ని వసతులు ఉన్నా ప్రహారీ గోడ లేకపోవడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల చుట్టూ ప్రహారీ నిర్మించాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. కనీసం ఈ సంవత్సరం అయినా ప్రహారీ గోడ నిర్మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

- రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- అతివేగం అత్యంత ప్రమాదకరం
- నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా నంద్యాలలోని నేషనల్ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మల్లికా ర్జున గుప్తా మాట్లాడుతూ ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడేందుకు ప్రజలకు, డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మోటర్ సైకిల్ నడిపే వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని అన్నారు. ప్రతిఒక్క రు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరిం చాలని అలాగే లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అన్నారు. మితిమీ రిన వేగంతో ప్రయాణించరాదని అన్నారు. ప్రతిఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పా టిస్తే ప్రమాదాలను అరికట్ట వచ్చునిఅన్నారు. పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## లంపి వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలి

### ఏడి వెంకటేశ్వర్లు



టీకాలు వేస్తున్న ఏడి డాక్టర్ వెంకటేశ్వర్లు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** పశువులకు లంపి వ్యాధి సోకకుండా నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ ఏ డి వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని సింగవరం గ్రామంలో జరుగుతున్న లంపి నిరోధక టీకా కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ డి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లంపీ వ్యాధి ఎక్కువగా తెల్ల పశువులలో వస్తుందని, ఈ వ్యాధి వచ్చిన పశువులలో జ్వరం ఎక్కువగా ఉంటుందని ,చర్మం మీద దద్దుర్లు , ముక్కు నుండి స్రావాలు కారడం, కాళ్ళ వాపు మరియు జబ్బ వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని , ఈ వ్యాధి దూడలలో వచ్చిన యెడల మరణాల శాతం ఎక్కువగా ఉంటుందని, వ్యాధి సోకిన పశువులను దూరంగా ఉంచి క్రమం తప్పకుండా చికిత్స చేయించుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. లంపీ వ్యాధి గురించి రైతులకు తగు సూచనలు చేయడం జరిగినది. అనంతరం సింగవరం పశు వైద్యశాలను తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ మహబూబ్ బాషా పాల్గొనడం జరిగినది.

## దొంగలను త్వరగా పట్టుకోవాలి

### – మాజీ ఎమ్మెల్యే కాటసాని



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** బుగ్గ రామేశ్వర స్వామి హుండీలను దొంగతనం చేసిన దొంగలను త్వరగా పట్టుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం బుగ్గ రామేశ్వర స్వామిని కాటసాని రాంభూపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మీదివే ముల ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథగౌడ్‌లు దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గత వారంలో ఆలయంలో జరిగిన హుండీ దొంగతనాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవుని హుండీలను కూడా దొంగలించడం బాధాకరమైన విషయమని దొంగలను త్వరగా పట్టుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ చూడాలని రాజకీయాలకతీతంగా దేవాలయాలను అభివృద్ధి చేయాలన్నారు. గతంలో టిటిడి నుంచి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5కోట్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం కూడా దేవాలయాలను అభివృద్ధి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని స్టాంటనపురం, బాలాజీనగర్, మమతనగర్‌లో నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పిడిసిఎల్ ఏడిఈ నాగప్రసాదు తెలిపారు. విద్యుత్ అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ కోత ఉంటుందని ప్రజలందరు సహకరించాలని కోరారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణమే టీడీపీ కూటమి ప్రభుత్వ లక్ష్యం



వార్డులోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్, కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా నంద్యాల పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్‌లాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అందులో భాగంగానే గతంలో ఎన్నడు లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. గత సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొంత మందికి సంక్షేమ పథకాలు ఇచ్చిందని పథకాలు అందని పేదవారు ప్రశ్నిస్తే వారిని పోలీసులతో కొట్టించి జైళ్ళల్లో వేసేవారని కాని కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అందిస్తున్నారని ఒకవేళ అందనివారు ఉంటే ఏ కారణం చేత అందలేదో విచారణ చేసి వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని సీఎం ఆదేశించారన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ వారికి ఏపథకం వచ్చిందో అని ఫిరోజ్ అడిగి పథకాలు రానివారికి సచివాలయ సిబ్బందికి చెప్పి ఎందుకు రాలేదో వారికి తెలియజేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో ప్రతి పథకం అందుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బింగుమళ్ళ శ్యాంసుందర్‌గుప్తా, ఆనంద్, ఉప్పరి సురేష్, కామిని మల్లికార్జున, గోవిందనాయుడు, బద్రిశెట్టి రవి, నాగప్రసాద్ కుమార్, కృపాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు బిగించదారు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేవారు. సోమవారం విద్యుత్ కార్యాలయం ఎదుట స్మార్ట్ మీటర్లు బిగించరాదని సిపిఎం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యుత్‌కు పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు చొప్పున విద్యుత్ చార్జీలను పెంచుతుందని ఆరోపించారు. ప్రజలు చెల్లించిన విద్యుత్ బిల్లులతో విద్యుత్ లైన్లు, స్థంబాల తయారీని ప్రైవేటు కంపెనీలకు అప్పగించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# దోపిడీ దొంగ అరెస్టు

**– రూ.18500లు,
ఏటిఎం, క్రెడిట్, కారు స్వాధీనం**



మాట్లాడుతున్న డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో దోపిడీలకు పాల్పడుతున్న వల్లెపు రమేష్ అనే దోపిడీ దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.18500లు, ఏటిఎం, క్రెడిట్, కారు స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామానికి చెందిన జొహరాపురం నూర్ బాషా అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీన బళ్లారి చౌరస్తా నుండి దేవనకొండకు పోవాలని అటువైపు వెళ్తున్న కారును ఆశ్రయించగా కారు డ్రైవర్ సరే రూ.100లు ఇస్తే దింపుతామని చెప్పి ఎక్కించుకున్నాడు. పెద్దపాడు గ్రామానికి చేరే సరికి కారు డ్రైవర్ వల్లపు రమేష్ మరో ముగ్గురు కలిసి నూర్ బాషాను కొట్టి అతని వద్ద ఉన్న రూ.6500నగదు, సెల్ ఫోన్, ఏటిఎం, క్రెడిట్ కార్డులను దోపిడీ చేసి అతడి ఫోన్‌పే పిన్ నెంబర్ చెప్పించుకుని నెరవాడ వద్దనున్న సాయిబాబా దేవాలయానికి వెళ్లే దారిలో పొలాల్లోకి తోసి వెళ్లిపోయారు. వెంటనే అతను స్థానిక నాగలాపురం పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 7వ తేదీన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డిఎస్పీ ఆద్వర్యంలో దర్యాప్తు చేపట్టిన రూరల్ సర్కిల్ సిఐ చంద్రబాబు నాయుడు సోమవారం కల్లూరు మండలం జగన్నాథగట్టు కోనేరు వద్ద రమేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అలాగే నేరానికి ఉపయోగించిన ఏపి31బిటి 9799కారును, సెల్‌ఫోన్ల ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసును త్వరగా ఛేధించిన సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, పోలీసులు జి ప్రతాప్ కుమార్, ఆర్ సుబ్బరాయుడు, రవీంద్ర సింగ్, షేక్ షమీర్,మద్దిలేటి,రవిలనుడిఎస్పీ అభినందించారు.







స్వాధీనం చేసుకున్న నగదు, కారు, ఎటిఎం కార్డులు

# జడ్‌పి పరిధిలో ముగ్గురికి కారుణ్య నియామకం



నియమక పత్రాలు అందచేస్తున్న జడ్‌పి సిఈఓ, ఛైర్మెన్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా పరిషత్ పరిధిలో ముగ్గురికి కారుణ్య నియామక పత్రాలు అందచేసినట్లు జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ పరిధి లో ఖాళీగా ఉన్న కార్యాలయ సహాయకులుగా కారుణ్య నియామక పత్రాలు అర్హత, అభిష్టం మేరకు జడ్‌పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చేతుల మీదుగా అందచేశారు. నియామకాలు అందుకున్న వారిలో ఇలియాస్ వెలుగోడు మండల పరిషత్ కార్యాలయ సహాయకుడిగా, విజ్జులత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేమకల్లు సహాయకురాలుగా, ఎస్ రిజ్వాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరివెల్ల సహాయకురాలిగా నియామక పత్రాలు అందుకున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగులో మురికి కాల్వాల సమస్యలు : ఎమ్మెల్యే బుడ్డా



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో 119, 120 బూత్‌లలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సోమవారం సాయంత్రం సుపరిపాలన లో తొలి అడుగు, ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు గజమాలతో సత్కరించి టపాసులు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ పథకం, తల్లికి వందనం పథకాలను వివరించారు. ఉచిత గ్యాస్‌కు సంబంధించిన సబ్సిడీ నగదు బ్యాంక్ నందు జమ కాలేదని, తల్లికి వందనం డబ్బులు జమ కాలేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత బూత్ కన్వీనర్‌కు సచివాలయంలో విచారణ చేసి డబ్బులు వచ్చేలా ప్రయత్నించాలని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే మురుగు కాల్వల్లో చెత్త కూరుకుపోయి కంపుకొడుతుందని, డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యేకు తెలపగా, డ్రైనేజీ కాల్వలపై మెట్లు ఏర్పాటు చేశారని, బండలు వేసి మూడ్చితే ఏలా అని, అక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్, టీడీపీ మండల అధ్యక్షులు అబ్దుల్ కలాంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ అన్నారపు శేషిరెడ్డి, మండ్ల శంకర్‌రెడ్డి, చంద్రబాబు, రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 9 మంది మరణించడం పై మంత్రి బి.సి దిగ్భ్రాంతి



మార్చ్యూరీలో మృతదేహాలను పరిశీలిస్తున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో లారీ బోల్తాపడి రోడ్డు ప్రమాదంలో 9మంది మరణించిన ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా టీడీపీ అద్యక్షులు జగన్ మోహన్‌రాజు , రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జి రూపానంద రెడ్డితో కలిసి మంత్రి బి.సి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చ్యూరికి వెళ్లి ఆయా మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. రోజువారి కూలి పని చేసుకునే వారు విధి లేని పరిస్థితిలో లారీపై ప్రయాణించడం దురదుష్టకరమని ప్రమాద ఘటనపై నివేదికలు ప్రభుత్వానికి పంపడం జరిగింది. మృతుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని అర్జీల పరిష్కారంలో నాణ్యతను పెంచి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు మెరుగైన దృష్టి సారించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఆర్డీవోలు ప్రతి రోజు తహశీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించే లా చూడాలన్నారు. ఇంకా 326 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. సమావేశంలో డీఆర్వో రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, అప్పటి విద్యార్థులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఎన్‌జీవోస్ కాలనీలోని ఖలీల్ సిద్ధిఖి ఉన్నత పాఠశాలకు చెందిన 2004-2005 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన 30 మంది విద్యార్థులు 20 ఏళ్ళ తరువాత విద్యనేర్పిన గురువులతో పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని పూర్వపు విద్యార్థి ముద్దం నాగ నవీన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పాఠశాలలో ఒకరినొకరు కలుసుకొని ఆత్మీయ పలకరించుకొని యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల మేనేజర్ ముస్తాక్, రిటైర్డ్ హెచ్ఎం నాగేశ్వరరెడ్డి, హెచ్ఎం సిద్ధికి, అస్మద్దీన్,మస్తాన్, ఖదీర్, అంజద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తించుకొని ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. పూర్వపు విద్యార్థులందరూ కలిసి పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు మురళీ, సుబ్బరాయుడు, యునస ఇర్ఫాన్, ఫయాజ్, సంజీవ, శ్రీరామ్, రమీజా, రేష్మ, పద్మావతి, భరణి, విజయ, రాజేశ్వరి,రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**– నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్**



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయలలో నిర్వహించిన పిజిఆర్‌యస్ లో 22అర్జీలు వచ్చాయి. వాటి పరి ష్కారానికి చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అర్జీల్లో కొన్ని వెంకటాద్రి కాలనీ నందు తమ ఇళ్ల వద్ద పైప్‌లైన్ వేయించాలని స్థానికురాలు బొగ్గుల రాజేశ్వరి విన్నవించారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలను చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించాలని సిఐటియు ప్రతినిధులు అంజి, మద్దిలేటి, అశోక్ కోరారు.

# టీబీ వ్యాధిని నిర్మూలించండి



పౌష్టికాహార కిట్లను అందచేస్తున్న ఎంపి నాగరాజు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** టీబీ వ్యాధని ప్రతిఒక్కరు వాటి లక్షణాలన తెలుసుకుని ముందుగానే పసిగట్టి నిర్మూలించాలని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు అన్నా రు. సోమవారం టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపును ప్రారంభించా రు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిని నిర్మూలించడానికి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాధి యొక్క లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, బరువు తగ్గడం, ఆకలి మంద గించడం, దగ్గితే గళ్లలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నవారు గల్ల పరీక్షలు, ఎక్సరే పరీక్షలు చేయించుకుని ఆరు నెలలు మందులు వాడితే ఈ జబ్బు తగ్గిపో తుందని తెలిపారు. టీబీ పేషెంట్లకు పౌష్టికాహార పేషెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, డిస్టిక్ టీబీ న్యూక్లియస్ ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ మంజూష, డాక్టర్ మనోజ్ కుమార్, ఎంపి పిహెచ్ఎన్ నిర్మలాదేవి, టీబీ టీం నిషిత్ కుమార్, ఇమ్రాన్ ఎంఎల్‌హెచ్‌పి ఎస్ఏఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రైతుల అభివృద్ధి : మాండ్ర, గిత్త

## మద్దూరు సొసైటీ చైర్మెన్‌గా జనార్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**పాములపాడు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే రైతులు అభివృద్ధి చెందుతారని నందికొట్కూరు పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని మదూ్దరు గ్రామంలో మద్దూరు వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్యతో పాల్గొన్నారు మద్దూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా కామిరెడ్డి జనార్దన్ రెడ్డి, సభ్యులుగా వీర కృష్ణుడు, బసిరెడ్డి అరుణమ్మ లతో సొసైటీ సీఈవో ముర్తుజావలి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని అన్నారు ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో ఉన్నారని రైతులకు సకాలంలో నీళ్లు ఇవ్వలేకపోయారని నియోజవర్గంలో 2014- 19 ఎత్తిపోతల పథకాలు వచ్చాయని గుర్తు చేశారు రాబోయే రోజుల్లో నీటి సంఘాల ద్వారా ప్రతి పొలానికి రోడ్లు వేస్తామని తద్వారా పంటను సురక్షితంగా బయటకు తీసుకురావచ్చు అని అభిప్రాయపడ్డారు మద్దూరు సొసైటీలో ప్రస్తుతం 14 కోట్ల టర్న్ అవర్ ఉందని వాడాల, మద్దూరు పెంచికలపల్లె, కృష్ణానగర్, గ్రామాల ప్రజలు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు పార్టీకి కష్టపడిన వారికి అన్ని పదవులు దక్కాయని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, అన్నారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్రానికి అభివృద్ధి చేసే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఆర్థిక వనరులు సృష్టికర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మాండ్ర శివానంద రెడ్డి ఎమ్మెల్యే జయసూర్య తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పజెప్పారని సకాలంలో రైతులకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు తిమ్మారెడ్డి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, రాయపాటి గోవిందు, ఖాతా రమేష్ రెడ్డి,నాగరాజు, మేనేజర్ సుధారాణి, సూపర్వైజర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.



టీడీపీ ఇంఛార్జీ మాండ్రను సన్మానిస్తున్న జనార్ధన్‌రెడ్డి



నూతన సొసైటీ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జనార్ధన్‌రెడ్డి

## ఏపీపీగా నియమితులైన రాజేష్‌రెడ్డికి ఘనంగా సన్మానం



ఏపీపీ రాజేష్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో ఏపీపీగా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎస్ఎన్ రాజేష్‌రెడ్డిని ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం రహీం మాట్లాడుతూ న్యాయవాది రాజేష్‌రెడ్డి తన వృత్తి ధర్మాన్ని నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ వవిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే వారని, అలాంటి బాధ్యత గల పైరుడికి ఏపీపీగా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు. ఏపీపీ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఏపీపీగా తనను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏపీపీ రాజేష్‌రెడ్డిని శాలువ, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు, క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం జానయ్య, ప్రసన్నకుమారి, సత్యనారాయణ, రహంతుల్లా, మోహన్‌బాబు, శివరామిరెడ్డి, శివశంకర్, నబీ రసూల్, జమాల్ బాషా, ప్రభు నైవేద్యం, జోషప్, తదతరులు పాల్గొన్నారు.

## పొలం ఆక్రమించుకున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు



మాట్లాడుతున్న రైతు కంచర్ల గోవిందు

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** విక్రయం ద్వారా తాము అను భవంలో ఉన్న పొలంలో 40 సెంట్లు అక్రమంగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన కంచర్ల గోవిందు. బాధితుడు తెలిపిన వివరాలు మేరకు కంచర్ల గోవిందు అనే రైతుకు పెద్దదేవలాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 411లో 3.93 ఎకరాలు రిజిస్టర్ ద్వారా 1994 వ సంవత్సరంలో కొనుగోలు చేశా మన్నారు. గత మూడు సంవత్సరాల నుండి పొలం అమ్మిన నారాయ ణరెడ్డి, ఆయన కుమారుడు రమేష్ రెడ్డి భార్య వెంకట లక్ష్మమ్మలు తమ అనుభవంలోని భూమిలో 40 సెంట్లు అక్రమంగా ఆక్రమించుకొని కబ్జా చేసి సాగు చేసుకుంటున్నట్లు తెలి పారు. ఆన్లైన్లో తమ పేరు మీద 3.88 ఎకరాలు ఉన్నదని భూమి పైకి వచ్చేసరికి 3.48 ఎకరాలు మాత్రమే ఉన్నదని సదరు విషయాన్ని మం డల తహసిల్దారికు, గ్రామ సర్వేయర్ లకు గత మూడు సంవత్సరాల నుండి ఎనిమిది సార్లు అర్జీలు ఇచ్చిన పరిష్కరించడం లేదని, సమస్య పరిష్కారం గాక సోమవారం స్పందన జిల్లా కలెక్టర్ కు అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తమ న్యాయమైన భూ సమస్యను పరిష్కరించాలని పత్రికా ముఖంగా కోరారు.

## బదిలీపై వెళ్లిన సర్వేయర్లకు ఘనసన్మానం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ సచివాలయాల్లోని సిబ్బందిని బదిలీల కార్యక్రమం నిర్వహించింది. అందులో భాగంగా దొర్నిపాడు మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేసిన గ్రామ సర్వేయర్లు గంగాధర్, కార్తిక్, వందన, ఈశ్వరమ్మ, వి.ఆర్.ఒ ప్రవీన్‌లను తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, వి.ఆర్.ఒల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభద్ర మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని బదిలీపై వెలుతున్న ఆయా గ్రామాలను ఆ గ్రామ ప్రజలతో సత్‌సంభంధాలను కలిగి పనిచేయాలని ఆమె సూచించారు. నిరంతరం పనిమీద ప్రత్యేక శ్రద్ధ కనబరిచాలని ఆమె అన్నారు. వందన ఎర్రగుడిదిన్నె, ఈశ్వరమ్మ పెద్దకంబలూరు, కార్తిక్ పేరాయిపల్లె, గంగాధర్ జంబులదిన్నె, వి.ఆర్.ఒ ప్రవీన్ ముత్యాలపాడుకు బదిలీపై వెళ్లినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర, డిప్యూటీ తహశీల్దార్ మాధవ్, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, వి.ఆర్.ఒలు సాంబశివుడు, నాగేష్, నారాయణస్వామి, మురళీ, సావిత్రి, రేవనూరు, సర్వేయర్ నాగార్జున, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విత్తన శుద్ధి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు



తనిఖీలు చేస్తున్న వ్యవసాయ, విజిలెన్స్ శాఖల అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** నంద్యాలలోని పలు పురుగు మందులు, ఎరువుల దుకాణాలు, విత్తనదుకాణాలు, విత్తన శుద్ధి కేంద్రాల్లో వ్యవసాయ శాఖ రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం సోమవారం ఆకస్మిక తనిఖీలు చేసింది. వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదే శాల మేరకు కమలాపురం వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి, అనంతపురం విజిలెన్స్ డిఎస్పీ నాగభూషణం, నంద్యాల వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్‌రావుతో కలిసి రాష్ట్ర స్థాయి బృందం తనిఖీ చేశారు. విత్తన, ఎరువుల నిల్వలను, స్టాక్ పత్రాలను, అనుమతి పత్రాలను పరిశీలించారు. న్యూ వసువాహిని ఆగ్రో ఏజెన్సీలో రూ.84 వేలు విలువైన, శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీలో రూ.70 వేలు విలువైన ఎరువులకు సరైన ధృవపత్రాలు లేనందు వల్ల తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు నరసింహా రెడ్డి, నాగభూషణంలు మాట్లాడు తూ గోడౌన్లలోని స్టాక్ నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు. అలాగే స్టాక్ బోర్డులను, రిజిస్టర్లను ప్రతిరోజు అప్‌డేట్ చేయాలని తెలిపారు. ఎంఆర్పీ ధరలకు విక్రయించి రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఎరువులను జిల్లాలో మాత్రమే విక్రయించాలని తెలిపారు. అలాగే విత్తన శుద్ధి కేంద్రాల యజమానులు ఫౌండేషన్ రిజిస్టర్, మొలకశాతం రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. ప్రాసెసింగ్ చేసే సమయంలో కల్తీ జరుగకుండా చూడాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్దే సిఎం ధ్యేయం

### – ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



మహిళకు సంక్షేమ పథకాల కరపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్దే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో బాగంగా సోమవారం కల్లూరు అర్బన్ 36వ వార్డు పెద్దపాడు గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఇంకా ఎవరైనా అర్హులై ఉండి పథకాలు అందని వారుంటే తమ దృష్టికి తీసుకొస్తే సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. అనంతరం వార్డు ఇంచార్జ్ తిరుమలేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్, కల్లూరు మండల అధ్యక్షుడు రామాంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ పియు మాదన్న, కో ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, పెద్దపాడు గ్రామ నాయకులు పెద్ద బీచుపల్లి, చిన్న బీచుపల్లి, కురువ ధనుంజయ, నాగరాజు, సల్కాపురం దేవేందర్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, పందిపాడు గ్రామాల నాయకులుశేఖర్ చౌదరి, కొంగనపాడు వినోద్, మైనార్టీ నాయకులు ఖాజా మియా, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి అన్నీ మోసపూరిత హామీలు

### – ఎమ్మెల్యే విరుపాక్షి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడివి అన్నీ మోసపూరిత హామీలని ఆలూరు ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి అన్నారు.సోమవారం స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంపై పార్టీ కార్యకర్తల సమా వేశం నిర్వహించారు.సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతు ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చంద్రబాబునాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అన్నారు.అన్నీ దొంగ హామీ లు ఇచ్చి మాటాలను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు.డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎక్కడ కనబడడంలేదని ఆయన సినిమాలు తీయడంలో బిజీగా ఉన్నారన్నారు.ఇక ప్రజలకు మంచి పాలన ఎప్పుడు అందింస్తారని ప్రశ్నించారు.రాబోయే రోజులో జగన్‌మోహ న్‌రెడ్డి ప్రతి ఒక్క కార్యకర్తలను గుండెల్లో చూసుకుంటారని భరోసా ఇచ్చారు .వైఎస్సారీపీకి బలమైన మండలం హొళగుంద మండలం అన్నారు.తగ్గేదే లే అన్నారు.ఎందుకంటే ప్రతిసారీ నాకు ఘన స్వాగతం పలుకుతారని వచ్చే 2029 ఎన్నికల్లో ఆలూరు స్థానం ఎమ్మెల్యేగా జగన్‌మోహన్‌రెడ్డికి మొదటి గిఫ్ట్ ఇవ్వాలని నాయకులు,కార్యకర్తలను కోరారు.నేను ఇన్‌చార్జీగా ఉన్నప్పుడు జగన్నను అడగగానే హొళగుంద, మార్లమడికి గ్రామానికి రోడ్డును నిర్మించిన ఘనత వైఎస్సార్సీపీకి దక్కిందన్నారు.వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతు భరోసా,పంటల భీమా పథకాలను అమూలూ చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలల అయినా అన్నదాత సుఖీభవ పంథకం కింద రైతులకు డబ్బులు అందించలేదన్నారు.ఇసుకను ఫ్రీ అని చెప్పారని కూటమి నాయకులు ఇష్టానుసారంగా ఇసుకను అమ్ముకుంటున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేంద్రరెడ్డి,చంద్రశేఖర్,కన్వీనర్ సఫివుల్లా,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి,నాయకులు ఈసా,శేషప్ప,ఎంపిటిసి మల్లికార్జున,కొండ అమరేశ్ ,నందీశ్,నాగభూషన్‌రెడ్డి,భాసస్కర్‌రెడ్డి,ఆనంద్,హనుమప్ప,జోండే సిద్దయ్య,మౌనేశ్, నరేంద్ర గ్రామాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




క్యూర్ కోడ్ స్కాన్‌ను చూపిస్తున్న ఎమ్మెల్యే,నాయకులు

సూర్య www.suryaa.com



# ప్రజా సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం..ఎమ్మెల్యే కేఈ



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ. శ్యాంకుమార్ అన్నారు. సోమవారం తుగ్గలి మండలం మారేళ్ల గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ. శ్యాంకుమార్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ను ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ వివరించారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. టిడిపి యాప్ లో స్వయంగా వారి సమ స్యలను నమోదు చేశారు. తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వంకృషి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీజడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మారెళ్ళ సొసైటీ చైర్మన్ వై.వి ప్రభాకర్ రెడ్డి, గిరిజన సలహా మండలిసభ్యులు వెంకటపతి,మాజీ ఎంపీటీసీ వెంకటరాముడు,టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,డి. వెంకటరాముడు, ప్రతాప్ యాదవ్, శ్రీనివాసులు, మోహన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది..

**బీసీ సెల్ అధ్యక్షుడు టి. మురళీనాయుడు**

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలనసాగుతోందని,టీడీపీ,జనసేన నేతలు ఉన్మాదుల్లా వ్యవహరిస్తున్నారని నియోజకవర్గ వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు టి. మురళి నాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రం గోనెగండ్లలో బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళినాయుడు మాట్లాడుతూ కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక వాహనంపై టీడీపీ,జనసేన శ్రేణులు జరిపినదాడిని బీసీలు తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న చైర్ పర్సన్ హారిక దంపతుల వాహనాన్ని అడ్డుకుని రాళ్లతో దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టడం దుర్మార్గపు చర్య అన్నారు. గంటకు పైబడి వాహనాన్ని నిలిపివేసి నోటితో చెప్పలేని బూతులు మాట్లాడటం వారినీచ సంస్కృతికి పరాకాష్ఠ అని అన్నారు. ఒక బీసీ మహిళ అని చూడకుండా ఈ విధమైన దాడులు చేయడం పోలీసులు ఈ విషయంలో చేతులెత్తేయడం సరికాదన్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసేందుకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతరం గొప్పలు చెప్పుకునే కూటమి పాలకులు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు రెడ్ బుక్ అరాచాకాలతో కాలకూట విషం కక్కుతున్నారన్నారు. ప్రజల హక్కులను ప్రభుత్వం ఏమాత్రం గౌరవించడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ జగనన్న ఆలోచనలకు ప్రజలు సర్వత్రామద్దతు పలుకుతున్నారన్న అక్కసుతోనే కూటమి ప్రభుత్వ పాలకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి సంఘటనలు మున్ముందు జరగకుండా ఉండేందుకు దాడికి పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మునిస్వామి, రంగస్వామి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సెల్ అధ్యక్షుడు టి. మురళినాయుడు

# రెవెన్యూ వర్సెస్ పోలీసు..!

**(మొదటిపేజీ తరువాయి..)**

యంత్రాంగానికి తేగేసి చెబుతుంది. నిబంధనల మేరకే కొలతలు చేయాలని పోలీసుశాఖ స్పష్టం చేస్తోంది. స్మశాన వాటికకు కొలతలు వేసి హద్దులు నిర్ణయించాలని వెళ్లిన రెవెన్యూ శాఖ బృందం ప్రాథమిక సమాచారాన్ని సేకరించి వెనుదిరగాల్సి వచ్చింది. రెవెన్యూ బృందం స్మశాన వాటిక ప్రస్తుత పరిస్థితిపై స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించారు. స్మశాన వాటిక చుట్టు ఉన్న యజమానులకు నోటిసులుజారీచేసినతర్వాతహద్దులనునిర్ణయించాలన్న నిర్ణయానికి వచ్చింది. స్మశాన వాటిక చుట్టు పడమర, ఉత్తరం దిక్కుల్లో షేక్ హుసేన్ బాష (మున్నా),తోట గోవిందు కుటుంబ సభ్యులు ఉన్నారు. దక్షిణం, తూర్పు దిక్కుల్లో ప్రముఖ వైద్యుడు మధుసూదన్‌రావు ఉన్నారు. డా. మధుసూదన్‌రావుకు చెందిన స్థలానికి చుట్టు శ్రావణిరెడ్డి కంచె వేసిన విషయం పాఠకులకు విధితమే. మరి రెవెన్యూ శాఖ నోటిసులను ఎవరికి ఇస్తుందన్న దానిపై సర్వత్రా ఆసక్తిని రెకెత్తిస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..రైతునగరం గ్రామస్తులు చందాలు వేసుకొని 46 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశారు. అందులో 30 సెంట్లు స్మశాన వాటికకు, 16 సెంట్లు దోభీఘాట్‌కు కేటాయించుకున్నారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని శ్రావణిరెడ్డి కబ్జా చేసినట్లు రైతునగరంకు చెందిన మార్కెట్ యార్డు చైర్మెన్ గుట్టుపల్లె హరిబాబు పోలీసులకు, ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. హరిబాబు ఫిర్యాదును పోలీసులు స్వీకరించలేదని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఆర్డీవో విశ్వనాథ్‌కు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా నంద్యాల అర్బన్ తహాశీల్దార్ పత్తి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ సహదేవుడు, వీఆర్వో సల్మాన్‌తో పాటు తలారీల బృందం సోమవారంస్మశానవాటికకు కొలతలు వేయాలని భావించి అక్కడికి వెళ్ళారు. కొలతలు వేయనున్నట్లు రెవెన్యూ బృందం రైతునగరం గ్రామస్తులకు సమాచారం అందించారు. కార్యాలయం నుంచి అక్కడికి వెళ్ళేలోగా పోలీసుశాఖలోని ఓఉన్నతాధికారి ఇందులో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది. తమకు చెప్పకుండా కొలతలు ఎలా వేస్తారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రెవెన్యూ నిబంధనల మేరకే కొలతలు వేయాలని స్పష్టం చేసినట్లు సమాచారం. స్మశాన వాటికకు హద్దులు నిర్ణయిస్తున్న విషయాన్ని చైర్మెన్ గుట్టుపల్లి హరిబాబు నంద్యాల తాలూకా సీఐ ఈశ్వరయ్యకు సమాచారం అందించారు. హద్దులు నిర్ణయించేందుకు అక్కడికి వెళ్ళిన రెవెన్యూ బృందం కొలతలు అటుంచి అక్కడి వాస్తవ పరిస్థితులను స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న రైతునగరం గ్రామస్తులు శ్రావణిరెడ్డిపై తీవ్ర స్థాయిలో కబ్జాఆరోపణలు చేశారు. తన పూర్వీకులదని చెబుతున్న శ్రావణిరెడ్డి సుమారు 40 సంవత్సరాల నుంచి ఎక్కడికి వెల్లిందని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చి ఆ స్థలం తమ పూర్వీకులదని స్మశానవాటికకువెళ్ళే రహదారితోపాటు సమీపంలోని పొలాల చుట్టు కంచె వేసినట్లు ఆరోపించారు. స్మశాన వాటిక స్థలానికి హద్దుల్లో ఉన్న పొలం యజనమాలు ఎవరు ఉన్నారని రెవెన్యూ బృందం సమా చారాన్ని సేకరించింది. మరి పడమర, తూర్పు హద్దుల్లో నోటిసులను డా. మధుసూదన్‌రావుకు అందిస్తారా, శ్రావణిరెడ్డికి అందిస్తారా అన్న దానిపై చర్చకు తెర లేచింది. రెవెన్యూ రికార్డుల్లో డా. మధుసూదన్‌రావు పేరు ఉన్నట్లు రెవెన్యూ వర్గాలు తెలుపుతున్నాయి. శ్రావణిరెడ్డి తమ పూర్వీకుల పొలాన్ని మధుసూదన్‌రావు కబ్జా చేశారని ఆరోపిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఇప్పటికే ఈ స్థలంపై కోర్టులో శ్రావణిరెడ్డి రెండు కేసులు వేసింది. నంద్యాల జిల్లా కేంద్రంలో రూ. కోట్ల విలువైన భూమిపై రోజుకో వివాదం తెర పైకి వస్తుంది. సాక్ష్యాత్తు గవర్నర్ పేరు మీద రిజిస్టర్ అయిన స్థలానికి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ శాఖ భావిస్తుంది. రెవెన్యూ శాఖ ఇందులో భాగంగా వేగంగా అడుగులు వేస్తుంటే పోలీసు శాఖ జోక్యంతో బ్రేక్‌లు పడ్డాయి. మరి ఈ స్థలం వివాదం ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి. గతంలో ఆ పొలాలను ఎన్నో ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న రైతు ఒకరిని ఒక సామాజిక వర్గానికి చెందిన ఒకరు తీవ్ర స్థాయిలో బెదిరించిన అంశం తాజాగా వెలుగులోకి రావడం కొసమెరుపు.,



కబ్జాకు గురైన స్థలంలో మృతదేహాలను పూడ్చిన అనవాళ్ళు



గ్రామస్తుల నుంచి సమాచారం సేకరిస్తున్న రెవెన్యూ బృందం

## ప్రతి దరఖాస్తును నాణ్యతతో పరిష్కరిస్తాం- తహాశీల్దార్ వెంకటలక్ష్మీ



**సి.బెళగల్,మేజర్ న్యూస్ :** ప్రజలనుండి వచ్చిన ప్రతి దరఖాస్తును నాణ్యతతో పరిశీలించి వెను వెంటనే పరిష్కారిస్తామని మండల తహాశీల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోసోమవారం తహాశీల్దార్ కార్యాలయం నందునిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా తహాశీల్దార్ ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం తహాశీల్దార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రెవెన్యూ, భూ సంబంధమైన జాయింట్ ఎల్పిఎం, భూ వ్యత్యాసం వంటి సమస్యలపై దరఖాస్తులు వచ్చాయనివాటిని వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని తహాశీల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. అటు ఎంపీడీఓ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినతులేమి కార్యక్రమానికి రాలేదని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి జి.మల్లేష్ కుమార్, శిశు సంక్షేమ సూపర్ వైజర్లు, విఆర్ఓ లు, డిప్యూటీ ఎంపీడీఓ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువకు నీటి విడుదల



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :**

ఈ నెల 15న హంద్రీనీవాకు నీటిని విడుదల అవుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణగిరి తహాశీల్దార్ ఎస్. ప్రకాష్‌బాబు అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌నుండి ఈ నెల 15న హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్‌కి నీటిని విడుదల చేస్తున్నారని ఆయన తెలిపారు. మండల ప్రజలు రైతులు పశువుల కాపరులు,గొర్రెల కాపరులు విద్యార్థులు కాలువలోకి ప్రవేశించకుండగా జాగ్రత్త వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి మూల్యాంకనం రెమ్యూనరేషన్ చెల్లించండి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన రెమ్యూనరేషన్ తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అక డమిక్ కమిటీ సభ్యులు కె. సాంబ శివుడు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు జిల్లా విద్యాశాఖ అధికారిని డిమాండ్ చేశారు. సోమవారం వారు జిల్లా విద్యాశాఖ అధికారిని కార్యాలయంలో కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిం చారు. గత మార్చి నెలలో జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్ష పత్రాలు మూల్యాంకన రెమ్యూనరేషన్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి వార్షిక మరియు సప్లిమెంటరీ పరీక్ష పత్రాల మూల్యాంకన రెమ్యూనరేషన్‌కు సంబంధించిన బిల్లులను త్వరగా నమోదు చేసి ఉపాధ్యాయులకు రావాల్సిన మొత్తాలను వారి ఖాతాలకు జమ చేయాలని కోరారు. అలాగే బదిలీ మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల వివరాలు ట్రెజరీ కార్యాలయ మునకు పొరపాట్లు లేకుండా పంపడానికి మండల విద్యాశాఖ అధికారులు మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



వినతి పత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గంగుల జన్మదిన వేడుకలు



రక్త దానం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి (నాని) జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గంగుల జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు గంగుల నానికి ఫోన్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, కేకే, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు ముందుగానే నీరు

**పాములపాడు మేజర్ న్యూస్ :**

ఖరీఫ్‌కు ముందుగానే నీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డిలు అన్నారు సోమవారం మండల పరిధిలోని లింగాల లిఫ్ట్ ఇరిగేషన్ . ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా నీరు ఇస్తే పంటలు మందుగానే పంటలు చేతికొస్తాయని, ఫలితంగా తుపాన్ల వల్ల పంటనష్టం తప్పుతుందని అన్నారు. నియోజకవర్గం లోని ప్రతి ఎకరా నీటితో సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కష్ట పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సురేంద్రనాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, దేవల్ల మురళి, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, లింగాల సర్పంచ్ మల్లీశ్వరరెడ్డి, రాయపాటి గోవిందు స్వాములు, రమేష్ రెడ్డి, పరమేశ్వరరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రీయ ధర్మ రక్షాదళ్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా తాడి రామకృష్ణారెడ్డి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీ లలితానగర్‌లో నంద్యాల జిల్లా రాష్ట్రీయ ధర్మ రాక్ష దళ్ జిల్లా కార్యవర్గం సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గా గోస్పాడు మండలంనకు చెందిన తాడి రామకృష్ణ రెడ్డి మరియు గౌరవ సలహా దారులుగా మండ్ల గంగాధర్ ను రాష్ట్రీయ ధర్మ రక్ష దళ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది అని రాష్ట్రీయ ధర్మ రక్ష దళ్ జిల్లా అధ్యక్షులు ఎన్ పి నవీన్ గౌడ్ తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన సొసైటీ ఛైర్మెన్ వైవి.ప్రభాకర్ రెడ్డి



**తుగ్గలి, మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం, మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్‌గా వైవి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా బొందిమడుగుల మోహన్, రాంపల్లి శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వైవి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సకాలంలో రుణాలు తీసుకొని వడ్డీలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు, మరియు సొసైటీ ఉద్యోగులు మధుసూదన్ నాయుడు, చాంద్ పీరా, షాషావలి, కాశీం, సతీష్, మాజీ సర్పంచ్ మసాలా శీను, టిడిపి నాయకులు కోతి కొండ కేదార్నాథ్ చౌదరి, మారెళ్ళ రామయ్య యాదవ్, ప్రతాప్ యాదవ్, ఖాతాదారులు, రైతులుపాల్గొన్నారు. అనంతరం సొసైటీ ఆవరణంలో మొక్కలు నాటారు.

## బీసీ వసతి గృహం వద్ద మురికి కాలువ ఏర్పాటు చేయండి

**మున్సిపల్ కమిషనర్ కు హాస్టల్ వార్డెన్ వినతి**



కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం వద్ద మురికి కాలువ ఏర్పాటు చేయాలని హాస్టల్ వార్డెన్ మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా వార్డెన్ మాట్లాడుతూ బిసి గృహంలో సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నారు అన్నారు. విద్యార్థుల దైనందిన అవసరాలకు ఉపయోగించే నీరు వెళ్లేందుకు ఈ ప్రాంతంలో మురికి కలవలేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బీసీ బాలల వసతి గృహం సమీపంలో మురుగు కాలువ ఏర్పాటు చేయాలని కమిషనర్ను కోరామన్నారు.

## ఎవరైనా ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడితే క్రిమినల్ కేసులు



విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే క్రిమినల్ కేసులు అవుతాయని కర్నూలు టుటౌన్ సిఐ జివి నాగరాజారావ్, ఎస్‌ఐలు సతీష్ కుమార్, మల్లికార్జునలు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు సోమవారం నగరంలోని అబ్దుల్లాఖాన్ ఎస్టేట్ వద్ద ఉన్న సోమ ఆర్కేడ్‌లో గల నారాయణ జూనియర్ కాలేజీ, కెవిఆర్ కాలేజీ, మౌర్య ఇన్ సర్కిల్ నందు గల శ్రీ చైతన్య కాలేజీల వద్ద ఈవ్‌టీజింగ్ చేస్తున్న 20మంది విద్యార్థులను అక్కడే పట్టుకుని ఈ విషయం తల్లిదండ్రులకు తెలిపి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకుని పిల్లలు, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకపై అనేక కాలేజీల వద్ద పోలీసు సిబ్బందిని మారువేశాలలో ఉంచుతామని ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు.సోమవారం మండల పరిధిలోని బైలుప్పల గ్రామం నందు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ రఘు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులైన డయేరియా, దోమల వలన వచ్చే మలేరియా, డెంగీ జ్వరలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే వర్షకాలంలో అంటువ్యాధుల ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే కాచి చల్లర్చిన నీటినే త్రాగాలన్నారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, టెంకాయ చిప్పలు, వాడి పడేసిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, రుబ్బు రోళ్లు వంటి వాటిలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మిదేవి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**-తిమ్మందొడ్డి, చింతమానిపల్లె లో సూపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహణ..**



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మారుమూల గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. మండల పరిధిలోని చింతమానిపల్లె, తిమ్మందొడ్డి గ్రామాలలో సోమవారం నాయకులతో కలసి సురిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి నాయకులనుండి ఘనస్వాగతం లభించింది. ఇంటి ఇంటికి తిరిగి ముందుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అరాతీశారు. తల్లికి వందనంపై ప్రజలు ఎమ్మెల్యేతో సంతోషం వ్యక్తంచేశారు. రవాణా కోసం రోడ్డు సరిగా లేదని పూర్తిగా ద్వాంసమైందని తిమ్మందొడ్డి నుండి మండల కేంద్రం బెళగల్ కు రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు గ్రామస్థులు, నాయకులు విన్నవించుకున్నారు. తొందరలోనే రోడ్డు నిర్మించి మారుమూల గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ చిన్నతిమ్మప్ప, అమర్నాథ్, సూర్యచంద్ర, హరి, బాలాజీ వెంకటేష్, భీమన్న, నాగరాజు, మీసేవ రామకృష్ణ, గౌస్, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న వైసీపీ నాయకులు కార్యకర్తలు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలో ఉన్న మండల అధ్యక్షుడు వీరభద్రుడు కార్యాలయంలో ఆలాగే స్థానిక పెద్దమ్మకానమ్ సమీపంలో ఉన్న మహబూబ్‌కాలనీలో వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో ఉపసర్పంచ్ మొహమ్మద్ సోహెల్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి భానసంచా పేల్చి సంబరాలుజరుపుకున్నారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ వీరభద్రుడుఉపసర్పంచ్ మహమ్మద్‌సోహెల్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడుమాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆళ్లగడ్డ తాలూకాలో గంగుల ఒకబ్రాండ్ అనిగత వైసిపిప్రభుత్వ హయాంలోఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని తెలిపారు. రాబోయే రోజుల్లో తాలూకాలో మళ్లీ వైయస్సార్‌సీపీ జెండా ఎగురవేసి శాసనసభ్యునిగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించుకుంటామన్నారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎక్కడ పర్యటించిన ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. జగన్ అంటే ఒక సునామీ అని ఆయన ప్రబంజనాన్నిఎవరుఅడ్డుకోలేరని తెలిపారు. కార్యక్రమంలో చక్రం సంస్థల ప్రముఖ వ్యాపార వేత్త ముళ్ళ షబ్బీర్ అహ్మద్, మండల ఉపాధ్యక్షుడు ముల్లారపి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చందూరు వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి రామగుంరెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు దస్తగిరి లక్ష్మిరెడ్డి మండల యూత్ అధ్యక్షుడు వార్డు మెంబర్ పెయింటర్ షరీఫ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షబ్బీర్, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ఎంపీటీసీలు లక్ష్మిరెడ్డి, ఫయాజ్, కడ్డీల రమణారెడ్డి,సర్పంచ్ గోవిందయ్య, గణేష్ రెడ్డి, ఖాదర్బాషా, దస్తగిరి, వార్డు మెంబర్ ఖురానుద్దీన్, రమణారెడ్డి, మల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, , బాబుల్ రెడ్డి, చిన్నబికారి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



అభివృద్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం కొండజూటూరులో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే అభివృద్ధి దిశగా నడుస్తోందని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ సమపాలనలో చేస్తూ పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగిందని అన్నారు. అదే విధంగా దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు మరియు జబ్బు పడిన వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తుందన్నారు. అన్నా క్యాంటిన్లు, డిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటనతో నిరుద్యోగులకు పరీక్షలు నిర్వహించి టీచర్ల నియామకానికి సర్వం సిద్ధం చేసిందన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, తల్లులకు తల్లికి వందనం నగదు అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఆగష్టు నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కొండజూటూరు గ్రామంలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ఎస్సార్‌బిసి కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొండజూటూరు మాజీ సర్పంచు, నీటి సంఘం అధ్యక్షులు సిద్ధం గంగ నారాయణ, టీడీపీ పాణ్యం మండల అధ్యక్షులు జయరామి రెడ్డి, టీడీపీ నాయకులు కొనిదేడు పుల్లారెడ్డి, బలపనూరు శివశంకర్ రెడ్డి, నెరవాడ గ్రామం అమరసింహా రెడ్డి, న్యాయవాది డా.జి.బాలస్వామి, గోరుకల్లు రవి, పాణ్యం ఎంపీటీసీ సభ్యులు రంగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు సోమవారం ఆత్మకూరు డివిజన్ పరిధిలోని మండలాలలో మందుల షాపులు మరియు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.రైతులకు పురుగు మందులు ఎరువులు విక్రయించే ముందు తప్పనిసరిగాబిల్లులు అందజేయాలని తెలిపారు కొన్ని షాపులలో రైతులకు బిల్లులు అందజేయకుండా విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో విజిలెన్స్ అధికారులు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఎరువుల షాపులపై తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి ఏడిఏ ప్రసాద్‌తెలిపారు. రాష్ట్రంలో గడిచిన కాలం కంటే ఈ సంవత్సరం ఎరువులను అధికంగా పంపిణీ చేశామని ఎక్కడ ఎరువుల కొరత లేదని అన్నారు. రైతులు సమస్యలను వ్యవసాయ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు ఆత్మకు డివిజన్లో 65 టన్నుల ఎరువులను సీజ్ చేసినట్లు తెలిపారు షాపు యజమానులు సీట్ చేసిన ఎరువుల కోసం సంబంధించి బిల్లులు చూపించిన వెంటనే వాటిని అమ్ముకునేందుకు అనుమతిస్తామని తెలిపారు ఈ నిరంతరం కొనసాగుతాయని అన్నారు రైతులకు ఎక్కడ ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేసిందని అన్నారు ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు శశికళ మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం | 15 జూలై 2025





# కృష్ణానదిలో భయం భయంగా.. పడవ ప్రయాణం



కృష్ణానదిలో ఇంజన్ బోటుపై ప్రయాణం చేస్తున్న ప్రయాణీకులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** శ్రీశైల జలాశయానికి సంవృద్ధిగా నీరు వచ్చి చేరడంతో సంఘమేశ్వరం వద్ద కృష్ణానదిలోఅలలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇలాంటి కృష్ణానదిలో పడవ ప్రయాణం భయం భయంగా ప్రతి రోజూ సాగుతుంది. ఎగిసి పడుతున్న అలలపై అనుమతులు లేని ఇంజన్ బోటు, ప్రమాదాలు నివారించే లైఫ్ జాకెట్లు లేకుండానే ప్రయాణం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణానదిలో పాత సిద్ధేశ్వరం నుంచి సోమశిలకు ప్రతి రోజు కృష్ణానదిలో ప్రజలు పడవ ప్రయాణం చేస్తున్నారు. ప్రభుత్వం మరుబోట్లను నిషేధించినప్పటికీ ఈ ప్రాంతంలో యదేచ్ఛగా అదే బోట్లను ప్రమాదకర స్థితిలో ఎగసి పడుతున్న అలల మధ్య ప్రయాణం సాగిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో ఇరు ప్రాంతాల వారు ఇష్టాను సారంగా బోట్లు తిప్పుతూ కాసులను సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతులు లేని బోట్లను తిప్పరాదని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని స్థానిక తహసీల్దార్ ఉమారాణి గత నెల క్రితం ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాలను లెక్క చేయకుండా అనుమతులు లేని బోట్లను, లైసెన్స్ లేకుండా, ఏలాంటి అనుభవం లేనివారు ఇంజన్ బోట్లను నడుపుతున్నారు. ఎద్దైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యుతని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో రూట్ మ్యాప్, లైసెన్స్‌లు, ప్రమాదాలు నివారించే లైఫ్ జాకెట్లు ఉన్నవారే బోట్లను నడపాలని ఆదేశాలు ఉన్నాయి. గతంలో కూడా ఈ కృష్ణానది పరివాహక ప్రాంతంలో బోటు ప్రమాదాలు జరిగి పలువురు మరణించిన సంఘటనలు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంజన్ బోట్లను తనిఖీ చేసి లైసెన్స్ కలిగిన వారు తిప్పేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ ఉమారాణిని వివరణ అడుగగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనుమతి, పోర్టుల నుంచి లైసెన్స్‌లు కలిగిన వారు మాత్రమే కృష్ణానదిలో బోటులు నడపాలని ఆదేశించామని, అనుమతులు లేకుండా బోట్లు తిప్పరాదని హెచ్చరించారు. లైసెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాన్ని పరిశీలించి లైసెన్స్ లేని వాటిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సమస్యలకు పరిష్కారం చూపాలి – కలెక్టర్ పి.రంజిత్ బాషా



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 5, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య,
టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జీ మాండ్ర శివానందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ రైతు సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వమేనని, రైతు ఆర్థిక అభివృద్ధి, రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిలు అన్నారు. పగిడ్యాల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిలు హాజరయ్యారు. ముందుగా పాలక వర్గ చైర్మన్ దామోదర్‌రెడ్డి, సభ్యులు శంకర్, పల్లె గంగన్నలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారికి వ్యవసాయ సహకార సంఘాలను తెచ్చుకోగలిగామని వారు అన్నారు. ఈ సందర్భంగా నియామకమైన వారికి అభినందనలు తెలుపుతూ మండలంలోని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ మురళీ, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నందికోట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, డీసీసీ కమిటీ చైర్మన్ ప్రసాదరెడ్డి, మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, డాక్టర్ నాగశేషులు, శ్రీనాథ్‌రెడ్డి, రమణ, బూషి గౌడ్, బాలీశ్వరగౌడ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ రామేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



హుండీని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ భ్రమరాంబిక రామేశ్వర స్వామి ఆలయంలోని హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. మూడు హుండీలకు రూ. 2,81,743లు, అన్నదానం హుండీకి రూ. 14,760లు మొత్తం రూ. 2,96,503లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ మద్దిలేటి తెలిపారు. ఆలయంలో అన్నదాన హుండీతో కలిపి మొత్తం 9హుండీలు ఉండేవని గత వారంలో ఐదు హుండీలు చోరికి గురయ్యాయని మిగిలిన మూడు హుండీలు, అన్నదాన హుండీ ఆదాయాన్ని దేవాదాయ శాఖ తనిఖీ అధికారి డి రమేష్ ఆద్వర్యంలో సోమవారం లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కాటినేని నారాయణ, బాలాజీ సేవా సమితి సభ్యులు దేవదాయ శాఖ సిబ్బంది , ఆలయ సిబ్బంది, ఓర్వకల్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకండి

– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులు మోసపోకూడదని..పోటీ పరీక్షల ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం నగరంలోని కొత్తపేటలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 102ఫిర్యాదులు వచ్చాయని, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.

# దొంగలను సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకొని కఠినంగా శిక్షించాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కాల్వబుగ్గ రామేశ్వరాలయంలో స్వామి వారి హుండీల దొంగలను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పోలీసులు త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం కాల్వబుగ్గ రామేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆలయ పూజారులు వేద ఆశీర్వచనాలు అందించారు. గత శుక్రవారం రాత్రి జరిగిన హుండీ దొంగతనం గురించి ఆలయ ఈఓ మద్దిలేటితో వివరాలను అడిగి తెలుసుకుని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ దేవుడి సొమ్మును దొంగలించడం బాధాకరమని సిసి ఫుటేజ్‌లో దొంగల ముఖాలు రికార్డు అయ్యాయని ఈ ఘటనపై దేవాదాయ శాఖ అధికారులు అదేరోజున ఫిర్యాదు చేయడం జరిగిందని వాటి ఆధారంగా త్వరగా దొంగలను పట్టుకొని శిక్షించాలని పోలీసు అధికారులకు తెలిపారు.



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి